AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.26/2021/SP/TS** **Date: 17-04-2021**

# విస్తారంగా వ్యాపిస్తున్న కోవిడ్ దృష్ట్యా అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమిష్ పాండ్య గారు పంపిన అతి ముఖ్య సందేశం:

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

ప్రస్తుతం కోవిడ్ విజృంభిస్తున్న దృష్ట్యా, వైరస్ ప్రభావ తీవ్రత చాలా పెరిగిన దృష్ట్యా అన్ని సమితి, భజన మండలీలలో అన్ని కార్యక్రమాలను తక్షణం నిలిపివేయవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

ఇప్పుడున్న వైరస్ వయసుతో సంబంధం లేకుండా అందరినీ ఇబ్బంది పెడుతుంది. తమిళనాడులో 15 సంవత్సరముల లోపు పిల్లలు వెయ్యి మందికి పైగా కోవిడ్ బారిన పడి అవస్థలు పడుతున్నారని వస్తున్న సమాచారం మీరందరూ విని ఉంటారు.

కావున రాష్ట్ర అధ్యక్షులు / జిల్లా అధ్యక్షులు అన్ని సమితి, భజన మండలీలలో అన్ని కార్యక్రమాలు వెంటనే నిలిపి వేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా అతిగా ఆలోచించి, సేవలకు ఉపక్రమించే కొద్ది మంది సేవాదళమును మీరు కట్టడి చేయాలి.

ఇంతేకాదు, రాబోవు ఈశ్వరాంబ దినోత్సవ వేడుకలలో కూడా ఏ ఒక్క బాలవికాస్ చిన్నారులు బయటకు వెళ్లే ఎలాంటి కార్యక్రమాలు ( పండ్లు, పాలు వితరణ, పక్షులకు మంచి నీరు, ఆహారం అందించు సేవలు లేదా ఏ ఇతర సేవలైనా) చేపట్టరాదు. ఎవరి ఇంటికి వారు పరిమితమై, జాగ్రత్తగా కార్యక్రమాలు చేసుకోవచ్చు. ఎలాంటి రిస్క్ ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోరాదు.

రెండు నెలలు పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి, తదనుగుణంగా ముందుకు వెళ్దాం.

తమిళనాడు లో చిన్నారుల విషయం తెలిసి నాకు ఎంతో బాధ కలిగింది.

రాష్ట్ర/జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర విద్యావిభాగ సమన్వయ కర్తలు తప్పకుండా శ్రద్ధ వహించి అన్ని జాగ్రత్తలు తీసుకొని ఇచ్చిన ఆదేశాలను తూ.చ. తప్పకుండా అమలు పరచాలని కోరుతున్నాను.

ముఖ్య గమనిక : అఖిల భారత అధ్యక్షుల వారి ఆదేశాలు అన్ని జిల్లాలలోని అన్ని సమితి, భజన మండలీల వారు వెంటనే అమలు చేయాలని మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్